

2వ పేజీలో..

## జిల్లా మొదటి స్థానంలో ఉండేలా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 26, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


# మహా శివరాత్రి వేడుకలకు.. ఆలయాలు ముస్తాబు

**నేడు శివపార్వతుల కల్యాణం**



2 లో..

**శివుడు లింగాకారంలో ఆవిర్భవించిన రోజు**

**ఆలయాల్లో అభిషేకాల నిర్వహణకు ఏర్పాట్లు**

**ఉపవాస దీక్షలను ఆచరించనున్న భక్తులు**

**శివరాత్రికి ప్రత్యేక బస్సులు**

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

మహాశివరాత్రి వేడుకలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ కమిటీల సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరపనున్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల కమిటీల సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అభిషేకాలను నిర్వహించనున్నారు. శివ పార్వతుల కళ్యాణాన్ని కనుల విందుగా తిలకించి భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. సూర్యాపేట జిల్లాలో పిల్లలమర్రి, మేళ్లచెరువు శివాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు సిద్ధం చేశారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో శివాలయాలు శివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యాయి. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించనున్నారు. జాగారం చేస్తారు. అభిషేకాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. మహాశివరాత్రి హిందువులు ఆచరించే ముఖ్యమైన పండుగ. శివుడు తాండవం చేసే రోజు. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో చతుర్దశి రోజు పండుగ వస్తుంది.



# డాక్టర్లు, సిబ్బందికి.. ప్రజలు సహకరించాలి



2 లో..

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 25

పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. కొన్ని కేసుల విషయంలో రోగులు, వారి సహాయకులు డాక్టర్లను, సిబ్బందిని పరుష పదజాలంతో దూషించడం వంటి సంఘటనలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా కాకుండా డాక్టర్లను ఇబ్బంది పెట్టవద్దని ఆమె కోరారు .గతంతో పోలిస్తే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు.

ఉపాధ్యాయ య.యల్.సి ఎన్నికలకు పటిష్ఠ

# బందోబస్తు ఏర్పాట్లు

**ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్**



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 25

వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు ఈ నెల 27 న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకొనుటకు

2 లో..

# క్రషర్ మిల్లులో.. ప్రమాదం

**ఇద్దరు కార్మికుల మృతి**

ఆలేరు ఫిబ్రవరి 25 ప్రభాభవార్త

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామం లో శ్రీ వెంకటేశ్వర క్రషర్‌లో మంగళవారం తెల్లవారు జామున జరిగిన



2 లో..

# మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి..)



శివుడు లింగాకారంలో ఉద్భవించిన రోజు. పరమేశ్వరుడి జన్మ నక్షత్రము ఆరుద్ర. శివుడు లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో పేర్కొన్నారు. సంవత్సరంలో 12 శివరాత్రులు వస్తాయి. అందులో మహాశివరాత్రి అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగుతాయి. విదేశాల్లో సైతం ఈ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. నేపాల్ లోని పశుపతినాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తారు. భాగమతి నదిలో స్నానాలు ఆచరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీశైలం, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఉజ్జయిని తదితర దేవాలయాల్లో ఈ వేడుకలు అంబరాన్ని అంటుతాయి. అంతేకాకుండా కర్ణాటక కేరళ తమిళనాడు రాష్ట్రాల్లో సైతం శివాలయాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. మహాశివరాత్రి పర్వదినం గురించి స్కాంద పురాణం లింగ పురాణం పద్మ పురాణా లలో వివరించారు. వివిధ పురాణాలు శివరాత్రి యొక్క ప్రాధాన్యత ను తెలియజేశాయి. సృష్టి స్థితి లయకారకుడైన శివుడు తాండవం చేసే రాత్రి మహాశివరాత్రి. స్తోత్రాలు శైవ గ్రంథాలు పఠణం భక్తుల హోరు విశ్వ నృత్యంలో చేరి ప్రతిచోట శివుని ఉనికిని గుర్తు చేస్తుంది. ఒక్కొక్క పురాణంలో పరమేశ్వరుడు గురించి వివరించారు. మహాశివరాత్రి సందర్భంగా వ్రతములు కూడా చేసుకుంటారు. వ్రతం చేసుకోవడంతో కోరిన కోరికలు కామం క్రోధం తదితర బంధాల నుంచి విముక్తి పొందుతారు. శివలింగానికి పూలు సమర్పించే పూజలు నిర్వహిస్తే సుఖ సంతోషాలు కలుగుతాయి. శివ మంత్రాలను శివలింగాన్ని పూజించి పూర్ణ క్రతువుతో ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. ఇంటికి తూర్పు దిక్కున కూర్చుని శివ మంత్రాలను చదివితే విశేష ఫలితాలు కలుగుతాయి. మేళ్లచెరువు శివాలయంలో నేడు ఉత్సవాలు ప్రారంభమవుతాయి. పరమేశ్వరుడు అక్కడ వెలవడంతో ఆ ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కోరిన కోరికలు తీరుతుండడంతో మేళ్లచెరువు స్వీయ స్వయం శంభు లింగేశ్వర స్వామి ఆలయం దిన దినాభివృద్ధి చెందుతుంది. మేళ్లచెరువుకు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. శైవ క్షేత్రాలకు నల్లగొండ రీజన్ పరిధిలోని అన్ని డిపోల నుంచి 70 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ మేరకు డ్రైవర్లు కండక్టర్లు ట్రాఫిక్ గ్యారేజ్ సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. కోదాడ నుంచి మేళ్లచెరువుకు 30 బస్సులు దేవరకొండ నుంచి శ్రీశైలం కు 25 మిర్యాలగూడ నుంచి వాడపల్లికి 5 మిర్యాలగూడ నుండి సుంకిశాలకు 5 మిర్యాలగూడ నుండి సోమప్ప దేవాలయానికి ఐదు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈనెల 25 నుంచి 27 వరకు ఈ బస్సులు నడుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ



బస్సుల్లో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుంది. అంతేకాకుండా సాధ్యమైనంత తొందరలో నల్లగొండ రీజియన్ పరిధిలోని నల్లగొండ డిపోకు 72 సూర్యాపేట డిపోకు 64 ఎలక్ట్రికల్ బస్సులు రానున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మేళ్లచెరువు వాడపల్లి సుంకిశాల సోమప్ప ప్రాంతాల్లో శివాలయాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వెళ్లి పరమేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొంటారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు ఈ బస్సులను నడుపుతారు. ఏది ఏమైనప్పటికీ నేడు శివాలయాలు శివనామస్మరణతో మారుమోగుతాయి.

# డాక్టర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాత, శిశు సంరక్షణ విభాగం, ఇతర విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ,అంతేకాక సమర్థవంతులైన డాక్టర్లు ఉన్నారని, 24 గంటలు కాకుండా 48 గంటలు నిరంతరం పనిచేసేందుకు ఇక్కడ డాక్టర్లు సంసిద్ధులుగా ఉన్నారని అన్నారు. అంతేకాక ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని, సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని, రేడియాలజిస్ట్ ను కూడా డిప్యూటేషన్ పై తీసుకోవడం జరిగిందని, హైదరాబాద్ ,రంగారెడ్డి జిల్లాలో ఉన్నంత మంది సిబ్బంది ఇక్కడ నియమించడం జరిగిందని తెలిపారు. అపారమైన సేవలు అందిస్తున్న డాక్టర్లకు,సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు కొన్ని కేసుల విషయంలో డాక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు జరిగాయని, అవి దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్ పి తోపాటు, ఆసుపత్రిని సందర్శించినట్లు తెలిపారూ. ఎవరూ చట్టాన్ని వారి చేతిలోకి తీసుకోవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటనల పట్ల జిల్లా యంత్రాంగం ఎంతో అప్రమత్తంగా ఉందని, విషయాన్ని అతి సూక్ష్మంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. గడచిన ఆరు నెలల నుండి ఆసుపత్రిలో చాలా మార్పులు వచ్చాయని, అందువలన ప్రజలు సంఘ వ్యతిరేక శక్తుల ప్రోత్సాహంతో ఎలాంటి దురుసు ప్రవర్తనకు పాల్పడకుండా, డాక్టర్లకు ,సిబ్బందికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కొంతమంది కావాలని డాక్టర్లను, సిబ్బందిని వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా చేయవద్దని ఆయన కోరారు. దేవరకొండలో సైతం ఇలాంటి సంఘటన జరిగిన సందర్భంగా కేసులు నమోదు చేయడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కావాలని రెచ్చగొట్టి దాడులు చేసే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం, అలాగే ప్రభుత్వ సంస్థల్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనల ప్రకారం నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయాల్సిన సెక్యూరిటీ పై సమీక్షించడం జరిగిందని, ఇదివరకే ప్రభుత్వాసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోగులతో వచ్చిన వారు కాకుండా బయట వ్యక్తులు ఒక గుంపుగా వచ్చి ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ,ఇకపై ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిఘాను తీవ్రతరం చేస్తామని ,ఎవరైనా డాక్టర్లు, సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాత్య నాయక్, జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటిండెంట్ అరుణశ్రీ ,డాక్టర్లు ఉన్నారు.

# వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోవాలి

## -జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

వినియోగదారుల చట్టంపై ప్రజలలో అవగాహన పెంచుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని మిల్లర్స్ అసోసియేషన్‌లో మంగళవారం జరిగిన వినియోగదారుల చైతన్య



సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చట్టంపై ప్రజలను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. నాణ్యమైన వస్తువులతో పాటు బిల్లులు కూడా వినియోగదారులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిస్పందన వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీతిరాల సాంబశివరావు, నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల అధ్యక్షుడు హిమగిరి, ఏలే వెంకటేశ్వర్లు, గురవయ్య, పూర్ణచందర్‌రావు, గోళ్ల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రషర్ మిల్లులో ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆలేరు ఎస్సై కె.రజనీకర్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఎస్ వి ఇన్ఫ్రాలో లోడింగ్ కోసం టిప్పర్ వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి లోతైన ప్రాంతంలోకి పడిపోవడంతో టిప్పర్ డ్రైవర్ ప్రహ్లాద్ సింగ్(19) సహాయకుడు సందీపిసింగ్(19) అక్కడిక్కడే మృతి చెందారు. టిప్పర్లో ఉన్న మరోవ్యక్తి లోకేష్ హైదరాబాద్ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాద సంఘటన విషయమై ఫిర్యాదు అందలేదని, ప్రాథమికంగా కేసును నమోదు చేసి విచారణ చేస్తున్నామని చెప్పారు.

# ఉపాధ్యాయ య.యల్.సి ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు తేది 25022025 సాయంత్రం 4 గంటల నుండి తేది 27052025 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో యం.ఎల్.సి ఎన్నికలకు సంబందించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు టి.యస్.యస్.పి సిబ్బందితో పాటు దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వీరందరూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు విధులు నిర్వహించనున్నారు అన్నారు. జిల్లాలో ఎన్నికలు ముగిసే వరకు 163 BNSS (144) సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని అన్నారు. వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడదని, లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీ ల వారు తేది 25022025 సాయంత్రం 4 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని అన్నారు.

# జిల్లా మొదటి స్థానంలో ఉండేలా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

(మొదటి పేజీ తరువాయి..)



మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎమ్ఎన్ఆర్ గార్డెన్ లో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సంక్షేమ వసతి గృహ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, పరీక్షలకు ప్రణాళిక వేసుకొని నూరుశాతం ఉత్తీర్ణత పొంది జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్లడానికి మొదటి మెట్టు అని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ లో మంచి భోజనం అందజేస్తున్నందున జ్ఞాపకశక్తి పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి చదువు ఒకటే మార్గం అని అన్నారు. జిల్లాలో పదవ తరగతిలో ఎవ్వరైతే టాప్ మార్కులు సాధిస్తారో వారికి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో సైకిల్ బహుమతిగా ఇచ్చి జిల్లా యంత్రాంగం సమక్షంలో పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టంగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, ఒక మంచి స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణతో పాటు, తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలనే లక్ష్యం ఏర్పరచుకోవాలని. పరీక్షలు దగ్గరకు వస్తున్నందున కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్య శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి, వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, సాంఘిక సంక్షేమ అధికారి వసంతకుమారి, జేపీసీ చైర్మన్ ఎం ఉపేందర్ రెడ్డి, తిలిజూలీ తారాబాయి, ఇంపాక్ట్ మోటివేషనల్ టీం, బీజువీక్లీ ప్రెసిడెంట్ ఇమాన్యూల్, సెక్రెటరీ శైలజ, వసతి గృహ సంక్షేమ అధికారులు ఆనంద్, విజయశాంతి, రమాదేవి, సునీల్,సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక జన్మదిన వేడుకలు

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సామూహిక జన్మదిన వేడుకులను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక పెన్షనర్స్ భవనంలో పులిజాల వెంకట రమణారావు రంగనాయకమ్మ దంపతుల పెండ్లిరోజు, పులిజాల సీతారామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులుచింతకుంట్లపూర్ణచంద్రారెడ్డి, చావావీరభద్రరావు, రాంరెడ్డి, రంగారెడ్డి,పోతుగంటిసత్యనారాయణ బొడ్డుపల్లి సుందరయ్య, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు. సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కబడ్డీ క్రీడాకారుడు అనిల్ కు ఘన సన్మానం

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సంకలబుడ్డి అనీల్ తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని తిరిగి ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయనను మంగళవారం గ్రామ యువత శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మారు మూల కల్లూరు గ్రామాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకరావడం అభినందనీయమన్నారు. అనీల్ అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో సైతం పాల్గొనే విధంగా ఆడాలని ప్రోత్సహించారు. ఉకార్యక్రమంలో బుడిగే సతీష్ కుమార్ చామకూరి వినోద్, పనికుమార్, సతీష్, వీరస్వామి, వినయ్, మనోజ్, నవీన్, వేణు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు

## నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి

*గరిడేపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



మండలంలోని గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న నర్సరీలను ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా నిర్వహించాలని గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కోరారు. మంగళవారం గరిడేపల్లి లో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నర్సరీలలో ప్రజలకు అవసరమైన మొక్కలను ఇప్పటినుండే పెంచుతున్నట్టు తెలిపారు. నర్సరీలను ఉపాధి సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కలను పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు కలుపులు తీస్తూ నీటిని అందించాలన్నారు. నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గరిడేపల్లి గ్రామపంచాయతీ నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏపీవో సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, వాచర్ కానుగు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి శివాలయాలు సిద్ధం



*గరిడేపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

మండలంలో శివరాత్రి పండుగ కోసం శివాలయాలు సిద్ధమయ్యాయి. మండలంలోని గరిడేపల్లి పొనుగోడు కీతవారి గూడెం గ్రామాల్లో ఉన్న శివాలయాలని శివరాత్రి జాతర ముస్తాబయ్యాయి. వీటిలో పొనుగోడు గ్రామంలో ఉన్న త్రిలింగేశ్వర దేవాలయం చారిత్రాత్మకంగా గుర్తింపు పొంది ఉంది. ఈ దేవాలయాన్ని కాకతీయ కాలంలో నిర్మించారు. సూర్యాపేట మండలం పిల్లలమర్రి, పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం, నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయాలతో పాటు పొనుగోడు లోని త్రిలింగేశ్వర దేవాలయాన్ని కాకతీయ రాజులు నిర్మించినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయి. దీంతో చారిత్రాత్మకంగా గుర్తింపు ఉన్న ఈ దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఎక్కడా లేని విధంగా ఈ దేవాలయంలో మూడు శివలింగాలు ఉంటాయి. ఈ మూడు శివ లింగాల మధ్యలో మంటపం ఉంటుంది. చారిత్రాత్మకమైన ఈ దేవాలయంలో ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ ప్రాంత ప్రజలు పురాతనమైన ఈ దేవాలయాన్ని ఎంతో పవిత్రమైన దేవాలయంగా పరిగణిస్తారు. దీంతోపాటు కీతావారిగూడెం, గరిడేపల్లి లో నిర్మించిన శివాలయాల్లో కూడా శివరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శివరాత్రి పర్వదినం రోజు రాత్రి శివుని కళ్యాణాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో జ్వాలాతోరణం లాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతారు. ప్రజలు పెద్ద ఎత్తున పూజలలో పాల్గొంటారు. పొనుగోడు త్రిలింగేశ్వర దేవాలయంలో, కీతవారిగూడెం శివాలయంలో మంగళవారం ప్రత్యేకంగా హోమాలు నిర్వహించారు. దేవాలయంలోఈ మూడు దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులను దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య



*నేరేడుచర్ల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి భాను నాయక్ అన్నారు, ఆయన మంగళవారం నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ సమావేశంలో ఆయనముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు, ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు,ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లిఅశోక్ రెడ్డి ఇన్ చార్జి ప్రిన్సిపల్ పర్రెడ్డి వెంకటరమణ,డీఈసీ సభ్యులు జానపాట కృష్ణయ్య,గుడిపాటి లక్ష్మయ్య, డాక్టర్ మద్ది మడుగు సైదులు , నెహ్రూ యువజన కేంద్రం స్టేట్ ఆర్గనైజర్ ప్రవీణ్ సింగ్ , దిర్శించర్ల ప్రధానోపాధ్యాయులుశ్రీనివాస్ రెడ్డి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## సైన్స్ పై అవగాహన పెరగాలి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని, మూఢనమ్మ కాలను పారదోలాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు అన్నారు.హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐ క్యు ఏ సి అండ్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక సౌజన్యంతో జాతీయ సైన్స్ దినోత్సవం 2025 అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సైన్స్ ప్రగతి వల నే ఆకాశంలో విమానాలు, రాకెట్లను ప్రయోగించడం తోపాటు సాంకేతిక పురోగా భివృద్ధి సాధ్యమైంది అన్నా రు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు పి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ జీవం పుట్టిన ప్పటినుంచి ఎన్నో పరిణామాలు చెంది ప్రస్తుతం మనం ఉన్న యుగం వరకు అభివృద్ధికి కారణం సైన్స్ ఫలితమే అన్నారు. అజ్ఞానాన్ని వీడి విజ్ఞా నం వైపుకు అడుగులు వేయా లని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కే సైదులు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ.సునంద, ।శీతిది కోఆర్డినేటర్ శ్రీ. ప్రియాంక,అధ్యా పకులు డాక్టర్ నగేష్,ఎస్.బాల రాజు, డాక్టర్ జే.వెంకటేశ్వర్లు, బి.నాగార్జున, పి.శ్రీనివాస్, ఏ స్వాతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

*.చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 25*



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, జాతీయ కబడ్డీ క్రీడా కారుడు మోర్తల నాగిరెడ్డి అన్నారు..మంగళవారం మండల కేంద్రంలో జడ్పీ హై స్కూల్ లో విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు..చింతలపాలెం మండల కేంద్రాన్ని రాబోయే రోజుల్లో పెద్దల సహకారంతో స్పోర్ట్స్ హబ్ గా మారుస్తానని, అదే విధంగా మినీ స్టేడియం వచ్చే విధంగా ప్రయత్నించి, ప్రతి క్రీడాకారుడికి, యువకులకు స్టేడియం ను అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానన్నారు.. రాబోయే రోజుల్లో స్టేడియం సాధించే దిశగా అడుగులు వేయబోతున్నట్లు పేర్కొన్నారు..పాఠశాలకు ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ అందజేసినందుకు గాను ప్రధానోపాధ్యాయులు, స్కూల్ శినిగి ఉస్మాన్ , అభినందనలు తెలిపారు

## సోమప్పలో మహాశివరాత్రి రెండవ రోజు పూజలు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 25 ప్రభాతవా ర్త*

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రెండవ రోజు నేరేడుచర్ల మండలంలోని సోమప్ప సోమేశ్వర దేవాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ జిల్లా సహాయ అధికారి కోదాటి భాస్కర శర్మ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సహస్ర లింగార్చన నవగ్రహ హోమం రుద్ర హోమం మహా నైవేద్యం నిరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చిత్తలూరు సత్యనారాయణ భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించగా ఆయా కార్యక్రమాలలో ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, ఈవో మృత్యుంజయ శాస్త్రి , వెంకట నారాయణ, ఎస్ఐ రవీందర్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి,పెండెం సైదులు, పగటిపరి సోములు, మాలోతు బాలమణి, నాగు, కట్ట గణేష్ రెడ్డి, కట్టా రామారావు, రహీం, కృష్ణారావు ,అజయ్, గోపి, చిత్తలూరు రామకృష్ణ, నీలా శీను, గోళ్ళ శ్రీను, చందా సతీష్, తాళ్లూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నేడే శివరాత్రి

*చండూరు,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

హిందువులు ఆచరించే ముఖ్యమైన పండుగలలో మహాశివరాత్రి ప్రాశ్యస్త్యమైనది.ఇది శివ పార్వతుల వివాహం జరిగిన రోజు.మహా శివరాత్రి చాంద్రమాన నెల నెక్కింపు ప్రకారం మాఘమాసం,కృష్ణ పక్షం చతుర్ధశిరోజు వస్తుంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని పురాణాల్లో ఉంది.శివరాత్రి పర్వదినం ఉపవాస,జాగరణలతో కూడి మిగతా పర్వదినాలకన్నా కొంత భిన్నంగా ,అత్యంత పవిపవిత్రమైనదిగా కనిపిస్తుంది. శివరాత్రినాడు శివుడి ప్రీతికోసం,అనుగ్రహం కోసం భక్తులు బిల్వపత్రార్చనలు,రుద్రాభిషేకాలు,మాలా ధారణలు,విభూతి ధారణలులతో పాటు పలు రకాల అభిషేకాలు నిర్వహిస్తుంటారు.మహాశివరాత్రి రోజున నిషితకాలం శివపూజ అనుసరించుటకు అనువైన సమయం.ఈ రోజున అన్ని శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహిస్తారు.శివ క్షేత్రాలలో ఈ ఉత్సవం గొప్పగా జరుగుతుంది.అభిషేకాలు,అర్చనలు,శివలీలా కథ పారాయణం జరుపుతారు.పన్నెండు జ్యోతిర్లింగాలు శివుడి పవిత్రమైన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.స్వయంభు లింగాలుగా పిలుస్తారు. శివరాత్రిరోజు అన్ని శివాలయాల్లో అత్యంత పవిత్రమైన లింగోద్భవ పూజ నిర్వహిస్తారు. లింగపురాణంలో ఆ మహాదేవుడే చెప్పి కథ ఉన్నది.సాక్షాత్తు ఆ పరమశివుడే శివరాత్రి వ్రత ప్రభావాన్ని పార్వతీదేవికి ఈ కథద్వారా చెప్పినట్లు పురాణంలో ఉన్నది.ఇకపోతే హిందూ సాంప్రదాయం ప్రకారం అందరి దేవుళ్లను విగ్రహ రూపంలో ఆరాధిస్తే శివుడిని మాత్రం లింగాకారంలో పూజిస్తాం.

# తాగు నీటికోసం ఖాళీ బిందెలతో మహిళల ఆంధోళన

*చింతపల్లి,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలంలో త్రాగునీటి కష్టాలు మొదలయ్యాయి.ఎండాకాలం రాకముందే నీటి కష్టాలు మొదలవడంతో ప్రజలు ఆంధోళనకు గురవుతున్నారు.ఎప్రిల్,మే నెలలో పరిస్థితి ఏంటని ఆంధోళన చెందుతున్నారు.మండల పరిధిలోని కుర్మేడు గ్రామం పద్మశాలి కాలనీలో వాం రోజులుగా త్రాగునీరు రావడంలేదని పలువురు మహిళలు మంగళవారం నాగార్జునసాగర్–

హైద్రాబాద్ హైవే రహదారిపై ఖాళీ బిందెలతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.కుర్మేడు ఎక్స్ రోడ్డు,పద్మశాలి కాలనీలకు వారం రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు రావడంలేదన్నారు. ప్రతీ రెండు రోజులకు ఒకసారి వచ్చే తాగునీరు కనీసం వారం రోజులైనా రావడంలేదన్నారు. పలుమార్లు అధికారులకు తెలియజేసినా చీమకుట్టినట్లైనా లేదని ఆరోపణ వ్యక్తం చేశారు.వెంటనే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు.మిషన్ భగీరథ ఏఈ శేఖర్ ,వాటర్ గ్రిడ్ ఏఈ లింగం,డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తర్ ధర్నావద్దకు చేరుకొని రెండు రోజుల్లో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నాను విరమించారు.

# పన్నాల గోపాల్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి..

*కొండమల్లేపల్లి,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



విద్య ఉపాధ్యా వ్యవస్థల సంక్షేమంకై పోరాడే ఖమ్మం,నల్లగొండ,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పన్నాల గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ జన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కర్నెకంటి కిరణ్‌కుమార్ నియోజకవర్గ పరిధిలోని ఉపాధ్యాయులను మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి గోపాల్‌రెడ్డి అని అన్నారు.గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయసంఘం తరుపున నిరంతరం వారి సమస్యల పరిష్కారానికై పోరాడుతున్న గోపాల్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బిఆర్ఎస్ లేనిదే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా

*మర్రిగూడ,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ లేనిదే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా అని రైతుబంధు సమితి మండల మాజి కన్వీనర్

బచ్చు రామకృష్ణ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ సభలు సమావేశాలు నిర్వహించాలంటే బిఆర్ఎస్ నాయకులను,కార్యకర్తలను ముందస్తుగా నిర్బందించి సమావేశాలు జరుపుకుంటున్న వైనం అని,సందర్భం వచ్చినప్పుడల్లా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నామ జపం చేయనిదే సిఎం రేవంత్‌రెడ్డికి పొద్దేపోదని,అలాంటిది బిఆర్ఎస్ పార్టీ ఉనికి లేదనడం,వారి దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీని,నాయకులపై విమర్శలు చేయడం తప్ప రేవంత్‌రెడ్డి ఏనాడు పాలనపై దృష్టి పెట్టలేదని మండిపడ్డారు.ప్రజా సమస్యలు,ఆరు గ్యారెంటీలు గాలికి వదిలేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని దుయ్యబట్టారు.ఎస్ఎల్‌బిసి ప్రమాదం దురదృష్టకరమని,ఈ సంఘటన కాంగ్రెస్ పార్టీ పుణ్యమేనని,దానిని కప్పి పుచ్చుకోవడానికి ప్రభుత్వం పడరాని పాట్లు పడుతూ బిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేస్తుందంటూ దివాలాకోరు ప్రసంగాలు చేస్తూ సంఘటనను గాలికి వదిలేసి కాంగ్రెస్ ఎన్నికలే ముఖ్యమన్నట్లుగా ప్రచారాలతో రాజకీయం చేస్తున్నది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రమైందని,పాత రోజులమాదిరిగానే రైతులు చెప్పులను లైన్‌లో పెట్టి ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. రైతుబంధు,రైతు సాయం రుణమాఫీ పూర్తి కాకపోడంతో రాష్ట్ర రైతాంగం అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి పాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మారగోని వెంకటయ్యయాదవ్,గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి,జిల్లా నాయకుడు చెరుకు శ్రీరామ్‌గౌడ్, సీనియర్ నాయకులు గంట రవి,రావిరాల మనోహర్,మాద సత్తయ్య,కొన్రెడ్డి ప్రకాష్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బోరు మోటార్ల కేబుల్ చోరీ:

*ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



వ్యవసాయ బావుల వద్ద ఉన్న బోరు మోటర్ల కేబుల్ వైర్లను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. ఈ సంఘటన మండల పరిధిలోని సబ్ స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. మంగళవారం బాధిత రైతులు యాస వెంకట్ రెడ్డి,యాస లింగా రెడ్డి అన్నదమ్ములు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న తమ వ్యవసాయ పొలంలో ఉపయోగంలో ఉన్న బావి వద్ద మోటారు నుంచి విద్యుత్ స్టార్టర్ వరకు గల కేబుల్ వైర్లను కట్ చేసి కరెంట్ కేబుల్ వైర్లను సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం మోటర్ ఆన్ చేయడానికి వెళ్లిన రైతులకు కేబుల్ వైర్లు మోటార్ ఫీజులు కనిపించలేదు. అన్నదమ్ములు వ్యవసాయ మీద ఆధారపడి బతుకుతున్న తమకు ఒకవైపు నీళ్ల అందక పంటలు ఎండిపోతుంటే మరొకవైపు దొంగలు బావుల దగ్గర మోటర్ల కేబుల్ వైర్లను దొంగలించడం ఆందోళనగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి తమకు తగిన న్యాయం చేసి దొంగలను శిక్షించాలని పోలీసులును కోరారు.

# వ్యాయామ ఉపాధ్యాయుడిని సన్మానం

*ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ కందడి దశరథ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీగా ఎన్నికైనందుకు గాను నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్ ,పోతగాని మల్లేష్ గౌడ్, దొంతర బోయిన భాస్కర్ లు మంగళవారం ఘనంగా సన్మానించారు.



# ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సావ

*వలిగొండ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా ప్రజాప్రతినిధులుగా ఉపాధ్యాయులుగా వేషధారణ ధరించి ఆయా పాత్రలు జీవించి నటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ మాట్లాడుతూ స్వపరిపాల దినోత్సవం జరుపుకొనడం వలన విద్యార్థుల్లో జ్ఞానం అనుభవం లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

*వలిగొండ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*




ఎమ్మెల్సీ ఎన్నికల కోసం స్థానిక వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్ నెంబర్ 140ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ రావు హనుమంతరావు పరిశీలించారు. పోలింగ్ సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలించి అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ లిస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# టిపిఎస్ఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ:

*ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా టిపిఎస్ఎఫ్ డైరీ,క్యాలెండర్ ను ఎంపీడీవో రాములు నాయక్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లోకేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం పలకాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాత వార్త:*

శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి 31వ అఖండ జ్యోతి యాత్రకు ఘనంగా పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని అఖండ జ్యోతి యాత్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం అఖండ జ్యోతి యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న హైదరాబాదులో జ్యోతి యాత్ర ప్రారంభమై ఉప్పల్ ఘట్కేసర్ ఔషపూర్ మీదుగా ఈ నెల 28న బీబీనగర్ కు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం కొండమడుగు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగే కళ్యాణ మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాసుల సత్యనారాయణ గౌడ్, లింగారెడ్డి, సోం ముత్యాలు, మంగ అశోక్ , వీరేశం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే మహాశివరాత్రి పర్వదినం



**వైరా,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**
మహాశివరాత్రి అనేది శివుని రాత్రి అని కూడా పిలుస్తారు. భక్తులు పగలు, రాత్రి ఉపవాసం ఉండి శివుడిని ఆచారబద్ధంగా పూజిస్తారు. మహాశివరాత్రి పూజ తెల్లవారుజామున ప్రారంభమవుతుంది. భక్తులు సూర్యోదయానికి ముందు స్నానం చేసి కొత్త దుస్తులు ధరించి శివాలయానికి వెళ్తారు. ఈ రోజు మహిళలకు అసాధారణ ప్రాముఖ్యత కలిగి ఉంది. వారు సాంప్రదాయ మహాశివరాత్రి పూజల్లో నీరు పాలు బిల్వ ఆకులు, బెరడు లేదా జుజుబే పండు వంటి పండ్లతో పాటు దూపం కర్రలు ఉపయోగిస్తారు. వారు శివలింగం చుట్టూ మూడు లేదా ఏడు ప్రదక్షిణ చేస్తారు. తర్వాత దూపం కర్రలతో పూజ చేస్తూ పాలు పోయడం, ఆకులు పండ్లు , పువ్వులు అర్పించడం జరుగుతుంది. మహాశివరాత్రి పూజల్లో ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. శివలింగానికి నీరు, పాలతో స్నానం





చేయడం బిల్వ ఆకులను సమర్పించడం సూచిస్తుంది. స్నానం తర్వాత సింధూరం పోయడం ధర్మానికి ప్రతీక. పూజా సమయంలో పండ్లు సమర్పించడం వలన కోరికలు నెరవేరతాయని, దీర్ఘాయువు వస్తుందని భక్తులు నమ్మకం. దూపం కర్రలు కాల్చడం సంపదకు చిహ్నం అని తమలపాకులు ప్రాపించక కోరికల నుండి ఉద్భవించిన సంతృప్తిని సూచిస్తాయి. దీపాలు వెలిగించడం జ్ఞాన సాధనకు ప్రతీక. ఈ పండుగ యొక్క ప్రధాన అంశాలు ఒకటి. శివాలయాల్లో రాత్రంతా జాగరణ చేయడం. దీని ఫలితంగా భక్తులు జాగరణలు నిర్వహిస్తారు. ఫలితంగా మహాశివరాత్రి రాత్రి దేవాలయాలు ఓం నమశ్శివాయ అనే మంత్రాలతో ప్రతిధ్వనిస్తాయి. పురుషులు, మహిళలు శివునిని గౌరవం భక్తి పాటలు పాడుతారు. మాఘమాసం అనేక పుణ్యకార్యాలకి విశేష ఫలప్రదమైన పండుగలకి ప్రసిద్ధి చెందిందని పురాణాల వలన తెలుస్తుంది. ఈ మాఘమాసం మహత్యం మొదటి శివుడు పార్వతికి ఆ తర్వాత నారదని ద్వారా సూతునికి సూదిని ద్వారా మునిగణానికి తెలిసింది. మాఘమాసం విష్ణు ప్రీతికరమైన పరమశివునికి అత్యంత ప్రీతికరమైన రోజు. మహాశివరాత్రి ఈ మాసంలోనే వస్తుంది. శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణువే అన్నారు. అంటే ఇద్దరు అనుకునే శివకేశవులు ఒకటే అని అర్థం ప్రతి మాస్తులను మాస శివరాత్రి వస్తాయి. కాని విష్ణు ప్రీతికరమైన మాఘమాసంలో వచ్చే మహాశివరాత్రి మహత్యం ఎంతో గొప్పది. మహాశివరాత్రి రోజున భక్తులు శంకరునికి మీద భక్తితో తమ భక్తి విశ్వాసాల ప్రకటించి ఉపవాసం జపం జాగరణలతో కాలం గడిపి తమకు సుఖ సౌఖ్యము ప్రసాదించాలని కోరుకుంటారు. శివుడు భిషేక ప్రియుడు నమ్మక చమకాలతో శివుడిని అభిషేకిస్తే సంతోషించి కోరిన కోరికలు నెరవేస్తాడని ప్రతీతి. మహాశివరాత్రి వ్రతం వెనక పురాణం ఉంది. మహాశివరాత్రి ఇతిహాసాలతో నిండి ఉంది. వాటిలో అత్యంత ప్రసిద్ధమైన పార్వతిదేవి శివుణ్ణి తన భర్తగా పొందడానికి చేసిన కఠినమైన తపస్సు కథ పౌరాణిక కథనాల ప్రకారం ఆమె అంకితభావం కారణంగా పాల్గొన మాసంలో చీకటి పక్షం యొక్క 14వ రోజున శివుడు పార్వతిదేవి వివాహం చేసుకున్నారు. మహాశివరాత్రికి ఆపాదించబడిన అపారమైన ప్రాముఖ్యత శుభానికి ఇదే కారణం. గరుడ పురాణం ఈరోజే ప్రాముఖ్యత నొక్కి చెప్పే భిన్నమైన కథనాన్ని అందిస్తుంది. ఈ పురాణం ప్రకారం ఒక వేటగాడు తన నమ్మకమైన కుక్కతో వేట యాత్ర కోసం అడవిలోకి వెళ్లాడు. కాని ఖాళీ చేతులతో తిరిగివచ్చాడు. అలిసిపోయి ఆకలితో ఉన్న అతను ఒక చెరువు దగ్గర విశ్రాంతి తీసుకున్నాడు. అక్కడ బిల్వ చెట్టు క్రింద ఒక శివలింగాన్ని గమనించాడు. విశ్రాంతి కోసం అతను చెట్టు నుండి కొన్ని ఆకులు తెంపాడు. అనుకోకుండా వాటిలో కొన్ని శివలింగంపై పడ్డాయి. తన పాదాలను శుభ్రపరచడానికి అతను చెరువు నుండి నీటిని చల్లుకున్నాడు. అనుకోకుండా కొన్ని శివలింగాలపై చల్లాడు. ఈ పనులు చేస్తుండగా అతని బాణాలలో ఒకటి. అతను పట్టు నుండి జారిపోయి శివలింగం ముందు నమస్కరించాల్సి వచ్చింది. అనుకోకుండా శివరాత్రి రోజున అతను శివ పూజ ప్రక్రియ పూర్తి చేశాడు. అతని మరణం తర్వాత యముడు దూతలు అతని ఆత్మను తీసుకెళ్లడానికి వచ్చినప్పుడు శివుని పరిహారం నుండి దేవతలు అతని రక్షించడానికి వచ్చారు.

## మార్చి 8 నుంచి పండితాపురంలో రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ జాతర

**కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి,పండితాపురం గ్రామంలో వేంచేసి యున్న రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత 9వ,రోజున ఆనవాయితీ ప్రకారం జాతర కార్యక్రమం ప్రారంభమౌతుందని మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు.శివాలయం ప్రాంగణంలో జాతర కరపత్రాలను మంగళవారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... పురాతన కాలం నుండి వందల సంవత్సరాల క్రితం నుండి కొమ్మినేపల్లి, పండితాపురం గ్రామంలో కొలువై ఉన్న రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి ఏడాది పాల్గున మాసం శుద్ధ ఏకాదశి నాడు అర్ధరాత్రి 12గంటలకు జరుగుతుందని, 4రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి కూడా దాదాపు 50వేల మందికి పైగా ఖమ్మం, మహాబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్లు, సూర్యాపేట



జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు.గతంలో ఇక్కడ ఎడ్లపందాలు, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని,మా చిన్నతనంలో దూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు కట్టుకొని వచ్చేవారని గుర్తు చేశారు.మార్చి 8న స్వామి వారి గుడికి తోరణాలంకరణ, 9న కళ్యాణం, 10న ఊరేగింపు, 11న పూర్ణాహుతి కార్యక్రమాలు సందర్భానుసారంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్లిబాబు యాదవ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బానోతు నర్సింహానాయక్, మేకల మల్లికార్జునరావు, పూజారి రామలింగేశ్వరశర్మ, మేకపోతుల మహేష్, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, జలగం శ్రీను, శీలం పుల్లయ్య, బండి లక్ష్మీనర్సు,బండి ఉపేందర్, గుగులోత్ రవి, బొమ్మగాని పిచ్చయ్య, తురక బిక్షం, బండి ఎల్లయ్య, దేరంగుల తిరపయ్య, చల్ల మల్లయ్య, శివరాత్రి, చిన్నబాబు, దొడ్డ వెంకన్న, బాదావత్ నాగరాజు, దాసరి గురేష్, అనంతల శ్రీను, చల్ల గోపి, చిర్రా అచ్చయ్య, కుంచపు కృష్ణ, బొమ్మగాని శ్రీను, వీరన్న, సూతగాని వీరన్న, వేముల వీరబాబు, బత్తుల వీరబాబు, బుర్ర రాజాలు, సురభి, మంగమ్మ, బోనెపల్లి బాబు, తొండల ముత్తయ్య, పల్లె ఉపేందర్, ఉన్నాం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తుంబూరిని కలిసిన కూసుమంచి జర్నలిస్టులు.

**.కూసుమంచి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**
రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డిని కూసుమంచి మండల వర్కింగ్ జర్నలిస్టులు కలిశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గడిచిన ఇరువై ఏళ్ళ నుంచి చాలా మంది జర్నలిస్టులు తమ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, గతంలో



పాలించిన ఏ ప్రభుత్వం కూడా మా సమస్యలను పరిష్కరించలేదని తెలిపారు. సమాచార శాఖ మంత్రిగా ✓ ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తమ సమస్యలను పరిష్కరిస్తారనే ప్రగాఢ విశ్వాసం ఉందని జర్నలిస్టులు అశాభావం వ్యక్తం చేశారు. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా జర్నలిస్టులకు న్యాయం చేస్తామని, ఆ దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలోమండల జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, సారబుడ్ల గోవిందా రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, మాతంగి భార్గవ్, నాగేశ్వరరావు, కొలికపొంగు సతీష్, ఇరుగు శ్రీనివాస్ రావు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలని ప్రచారం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**
రాభోయే విద్యా సంవత్సరంకు గాను నూతన అడ్మీషన్‌లు సేకరించేందుకు నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి ఆధ్వర్యంలో అధ్యాపకులు మంగళవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, గట్టుసింగారం, న్యూలక్ష్మీపురంలో గల కస్తూర్బా జూనియర్ కళాశాలను సందర్శించి, విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా జూనియర్ కళాశాల నందు విద్యార్థులు, అధ్యాపకులతో జరిగిన సమావేశంలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులు చేరటం వలన కలిగే సౌకర్యాలను, ప్రయోజనాలను వివరించి చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది ఎకరాల విస్తీర్ణంలో రూ.12 కోట్ల వ్యయంతో నేలకొండపల్లిలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నిర్మించబడిందని ఆమె చెప్పారు. తమ కళాశాలలో సుధీర్ఘ అనుభవం ఉన్న అధ్యాపక బృందం, కళాశాల ఆవరణ లోనే బాల,బాలికలకు వేర్వేరుగా వంద పడకల ఉచిత హస్టల్ భవన వసతి, అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్, పోటీ పరీక్షల పై ఉచిత శిక్షణ తమ కళాశాల ప్రత్యేకతలుగా ఆమె విద్యార్థులకు చెప్పారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆమె కళాశాల అధ్యాపకులను, అధ్యాపకేతర బృందాన్ని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**
ప్రజా కళాకారుడు, సిపిఎం సీనియర్ నాయకుడు మార్తి రంగయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సోమవారం రాత్రి గువ్వలగూడెం గ్రామం నందు గ్రామ సిపిఎంశాఖ ఆధ్వర్యంలో అమరజీవి మార్తి రంగయ్య 24వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ మార్తి రంగయ్య చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు దండా సూర్యనారాయణ, మార్తి కొండలరావు, గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి మార్తి సూర్యనారాయణ, పాల్గొన్నారు.

## సర్వోత్తమ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



**ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :**
నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సి అభ్యర్థి భారతీయ జనతా పార్టీ (గిశిగీళీ) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పాలేరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవ రావు,ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్. పలు స్కూళ్లలో టీచర్స్ ని కలిసి వారిని మొదటి ప్రాధాన్యత ఓటుని పులి సర్వోత్తమ రెడ్డి సీరియల్ నెంబర్ ఒకటో నెంబర్ పై 1 అంకె ఓటు వేసి వారిని బలపరిచి విజయానికి మీరంతా సహకరించాలని కోరడమైనది.

# ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

*తుర్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో పత్తి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మంద రామచంద్రయ్య కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అధికారిక లెక్కల ప్రకారం 434 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రైతు ఆత్మహత్యలు అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్



కుమార్, గిద్దే కరుణాకర్, తలారి శ్రీనివాస్, మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, నాంసాని సత్యనారాయణ, సురేష్ నాయక్, నాయకులు గోవింద్ చారి, రవీందర్ రెడ్డి ,పాండు, చెక్కల మల్లేశం, నల్ల శ్రీకాంత్, నరసింహారెడ్డి, ఎండి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు

# శివరాత్రి వేడుకలకు ముస్తాబైన శైవ క్షేత్రాలు

*రాజాపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవా*

శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రాజపేట మండలంలోని శైవ క్షేత్రాలు అందంగా అలంకరించ బడ్డాయి. బుధవారం ఉదయం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా భక్తులు శివరాత్రి పూజల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు విశేష కార్యక్రమాల్లో పాల్గొంటారు. అందుకోసం రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం, సింగారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం, చల్లూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివ శంకర ఆలయం ఇతర ఆలయాలు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రీ స్వామి వారి కోసం అభిషేకాలు, అష్టోత్తర పూజలు, లింగోద్భావం కార్యక్రమాలు జరుగుతాయి. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో పంచామృత అభిషేకాలు, మాన్యాస పూర్వక రుద్రాభిషేకం, భజనలు పల్లకి సేవ లింగోద్భావ కార్యక్రమాలు ఉంటాయని అలయ నిర్వాహకులు తెలిపారు. స్వయంగా భక్తులు స్వామి వారికి అభిషేకం చేసే అవకాశం కల్పిస్తున్నట్లు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు చెప్పారు. సింగారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాల ప్రారంభమై, ప్రత్యేక అభిషేకాలు సాయంత్రం శ్రీ స్వామివారి కల్యాణోత్సవం, మరుసటి రోజు 27వ, తేదీ రుద్ర హోమం పూర్ణాహుతి, ఎడ్ల బండ్లు ఆలయం చుట్టూ తిరగడం, స్థానిక పద్మశాలి సంఘం వారిచే



స్వామివారి ఊరేగింపు, 28వ, తేదీ అగ్నిగుండాలు గొలుసు తెంపడం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చల్లూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివ శంకర ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు హోమము, శ్రీ స్వామి వారి కళ్యాణము రథోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## బండి సంజయ్‌పై ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు

*రామన్నపేట, ఫిబ్రవరి25 ప్రభాతవార్త*



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీని పాకిస్థాన్‌తో పోల్చిన బండి సంజయ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి మంగళవారం జాతీయ ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని బి.ఆర్.కె భవన్‌లో కలిసి ఫిర్యాదును అందజేసినట్లు మండలానికి చెందిన టి.పి.సి.సి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర తెలిపాడు. ఈ సందర్బంగా రవిచంద్ర విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొలేక రాష్ట్ర రాజకీయాలలో మతాలను అడ్డు పెట్టుకుని రాజకీయం చేయడం బండి సంజయ్‌కి అనవాయితీగా మారిందని, దేశాల నడుమ సత్సంబంధాలను కొనసాగించే క్రీడలను కూడా ఆయన తమ స్వార్ధ రాజకీయాలకు వాడుకునే స్ధాయికి దిగజారడం దారుణమన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ బండిపై చర్యలు తీసుకోవాలని ఎం.పి చామల కోరినట్లు రవి తెలిపాడు. వారి వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సర్రోత్తమరెడ్డిని గెలిపించాలి

### -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఇంచార్జి తుమ్మలపల్లి హన్మంతెడ్డి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తమరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనిమిర్యాలగూడ బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఇంచార్జి తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, సునీతరెడ్డిలు కోరారు. మంగళవారం పట్టణంలోనిపలు ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్లను కలిసి బిజెపికి చెందిన స్వరోత్తమ్‌రెడ్డికి ఒక్కసారిఅవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఓట్లను అభ్యర్థించారు. వివిధ యాజామాన్యాల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలోభాగంగా ప్రధానమైన సిపిఎస్ రద్దు, 317 జివోను సమీక్షించడం, మెరుగైన పిఆర్ఎస్, పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కరువు భత్యం, 010 వద్దుకింద ఉపాధ్యాయుల వేతనాలు ఇప్పించడం , యుజిపి నిబంధన మేరకు అధ్యాపకులందరికి పేస్కేల్ వర్తింపజేయడం తదితర సమస్యలపైసంఘటితంగా పోరాటం చేసేందుకు కృషి చేస్తారన్నారు. 8వేల మంది ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే ఇప్పిస్తామని, అందుకోసం శాసనమండలిలో వాయిదా తీర్మానం, చర్చ పెడుతామన్నారు. బిజెపి పార్టీకి ఒక మారు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, రేపాల పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బంటు గిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరి గుట్ట వార్త

## నమిల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

*రాజాపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



రాజాపేట మండలం నమిల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నాము. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా ఎం. శ్రీవాణి, కలెక్టర్ గా యు. కల్పన, డిప్యూటీ కలెక్టర్ గా బి .భాను శ్రీ, డి. ఈ. ఓ గా, ఎన్ . ఫాతిమ, ఎం. ఈ. ఓ.గా వి . కావ్యశ్రీ చక్కగా పాత్రలు పోషించారు. ఉపాధ్యాయులుగా అఖిల, రేఖ, సౌమ్య, వైష్ణవి,దివ్య, శైలజ,పూజ శృతి, భవ్య, ఇంకా కొంతమంది విద్యార్థులు పాల్గొన్నారు .ఈ సమావేశంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థులు అఫీషియల్స్ గా పాల్గొన్న విద్యార్థులు వారి అనుభవాలను వివరించారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమకు కేటాయించిన పదవులను చక్కగా నిర్వహించారని ప్రశంసిస్తూ అభినందించారు. భవిష్యత్తులో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతి ప్రధానం చేసారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు,ఎం శ్రీనివాసరెడ్డి రాధా రాణి,మహిపాల్ రెడ్డి,మధుసూదన్, వీరస్వామి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైతున్న శ్రీ చండిక సోమేశ్వరాలయం

*.. ఆలేరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలేరు మండల కొలనుపాక గ్రామంలో గల శ్రీ చండీక సోమేశ్వరాలయం ము స్తాబ యింది, కొలనుపాక సోమేశ్వరాలయం, శ్రీశైలం,కా శీ,ఉజ్జం యిని, కేదర్ నాథ్ పంచ ఫీఠాలలో ఈ ఆలయం ఒక్కటి శ్రీ శ్రీ శ్రీ ఆది జగ్దురు రేణుక చార్య శ్రీ సోమేశ్వరస్వామి మహాలింగం నుం డి ఉద్భవించి దేశ దశదిశల పర్యటించి వీరశైవం భోధించి 1000 ఏళ్ల తర్వాత శ్రీ సోమేశ్వరుడు ఇదే మహాలింగంలో లింగక్యం చెందినట్లు చరిత్ర చెపుతుంది. 4 వేల ఏళ్ల చరిత్ర గల్గి దక్షిణ భారత దేశంలోనే పేరు గాంచిన పంచ ఫీఠాలలో కొలనుపాక సోమేశ్వరాలయం ప్రసిద్ధి చెందినది.కర్ణాటక, మహారాష్ట్ర, తమిళ నాడు,ఉత్తరప్రదేశ్ తో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి ఈ ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేస్తారు. ప్రతి మహాశివరాత్రికి ఈ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.అని ప్రధాన అర్చకులు సోమయ్య పంతులు తెలిపారు.

# నేటికీ పేదవాడికి అందని ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు

మోత్కూర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదని 6 గ్యారంటీలలో పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని రేషన్ కార్డులు ఇస్తామని సర్వేల పేరు కాలయాపన ప్రభుత్వం చేస్తుంది తప్ప ఆచరణలో అమలు చేయడం లేదని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు విమర్శించారు మంగళవారం మోతుకుల విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తున్న తీరును చూస్తుంటే, ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలాయని అన్నారు. గత ప్రభుత్వం పేదోడి ఇంటికల కలగానే మిగిల్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుక్షణమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారభిస్తామని చెప్పిన సర్కార్, దీపావళి కానుకగా ఇస్తామని, చెప్పినప్పటికి నేటికీ పేదోడి చెంతకు ఇందిరమ్మ ఇల్లు చేరలేదని, విమర్శించ్చారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో ధరఖాస్తులు చేయడంతో పాటు, మీసేవలో, రెవిన్యూ కార్యాలయాలలో ఒక్కో లబ్ధిదారుడు నాలుగు చోట్ల ధరకాస్తు చేసిన నూతన కార్డులు రాలేదని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు,



వికలాంగులకు ఇచ్చే ఆసరా పెంక్షన్ రెట్టింపు చేస్తామన్న ఎన్నికల హామీ అమలు కాకపోగా, నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో సంవత్సర కాలంగా కొత్త ఆసరా పెంక్షన్ కోసం దరఖాస్తు చేసుకొని ఎదిరి చూస్తున్న ఏ ఆసరా లేని నిరుపేదలకు ప్రభుత్వ భరోసా అందని పరిస్థితి నెలకొందని, వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, కొంపల్లి గంగయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు

# ఎస్పీ జన్మదినోత్సవ వేడుకలు



ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లాలో ని పోలీస్ సిబ్బంది ఎస్పీకి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :





యదాద్రి తిరుమల దేవస్థానం శ్రీ స్వర్ణగిరి మహాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం వేకువ జామున శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సుప్రభాతం తో మేల్కొలిపి నిత్యారాధనలు చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో తోరణ పూజ నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు.ఆలయంలోని యాగశాల లో చతుస్థానార్చన, మూర్తి కుంభ హోమములు ఘనంగా నిర్వహించారు. ఇష్టి యాగశాలలో సర్వ కార్య సిద్ధికి, విఘ్న నివారణ కొరకు విష్వక్సేన ఇష్టి హోవనమును నిర్వహించారు. అనంతరం శ్రీ వారు తిరుచ్చి వాహనం మీద కొలువుదీరి ఆలయ తిరుమాడ వీధులలో విహారించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు గోవిందా నామస్మరణలతో నృత్యాలు చేస్తూ స్వామివారి సేవలో పాల్గొన్నారు. స్వర్ణ గిరి క్షేత్రంలో శివరాత్రి, శ్రావణ నక్షత్రం సందర్భంగా బుధవారం గిరి ప్రదక్షణ వేకువ జామున నిర్వహిస్తున్నట్లు స్వామి వారి పాదాల వద్దకు వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులతో రావాలని ఆలయ ధర్మకర్త కోరారు.

## దాచారం దేవాలయంలో విగ్రహాల అపహరణ

మాత్కూర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మోత్కూరు మండలం దాచారం గ్రామం శ్రీ సీతారామ స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి గర్భగుడి తాళాలు పగలగొట్టి విలువైనవిగ్రహాలను గుర్తు తెలియని దుండగులు దొంగలించారు పూజారి తెలిపిన వివరాల ప్రకారం ఆలయం తాళాలు పగలగొట్టి గర్భగుడిలో ఉన్న విలువైన శ్రీ సీతారామస్వామి లక్ష్మణ రంగనాథమూర్తి స్వామి విగ్రహాలను దొంగలు దొంగిలించినట్లు మోత్కూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు గత కొద్ది రోజుల క్రితం ఇదే ఆలయంలో దొంగతనం జరిగింది వరుసగా దొంగతనాలు జరుగుతున్న పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు భద్రత ఏర్పాట్లు కట్టిన తరం చేయాలని డిమాండ్ చేశారు పూజారి శ్రీనివాసాచార్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు గారు తెలిపారు

# సేవా కార్యక్రమాలతో పేదలకు చేరువ కావాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, లైన్స్‌క్లబ్ వారి సంయుక్త అధ్వర్యంలో స్టార్ హాస్పిటల్ వారి నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఇలాంటి వైద్య శిబిరాల ద్వారాఎంతో మేలు జరుగుతుందని, వీటిని విస్తరింప చేయాలన్నారు. ఉచిత వైద్య అరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. అదే విధంగా పట్టణంలోని గ్రంధాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులసౌకర్యార్థం మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించి నిర్వాహకులు అందుకు అవసరమైనచర్యలు చేపట్టి త్వరలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.





అనంతరం నిర్వాహకులను అభినందించిన అయనఇలాంటి సేవా కార్యక్రమాలలో ప్రభుత్వపరంగా తమవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెగా హెల్త్ క్యాంపుహాస్పిటల్ సీఈవో భాస్కర్‌రెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ పట్టణ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంతోష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, వ్యాపారవేత్త గుడిపాటి నవీన్,లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్(డైమండ్), లయన్స్‌క్లబ్ పట్టణ అధ్యక్షులు లింగయ్య, వాస్తు మల్లారెడ్డి,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, లైన్స్‌క్లబ్ సభ్యులు వైద్యులు, స్టార్ హాస్పిటల్ సిబ్బంది తదితరులున్నారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డు ప్రజల తాగునీటి, పారిశుద్ధ్యం తదితర సమస్యల పరిష్కారానికి ప్రజల సహకారంతోతనవంతు కృషి చేస్తానని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి అన్నారు. బుధవారం వార్డు పర్యటన పరిధిలో గల సంతోష్‌నగర్‌లోని రెండవ అంగన్‌వాడీ కేంద్రం వద్ద నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలతో పాటు దోమల నివారణ విషపురుగులసంచారం తదితరములను మున్సిపల్ సిబ్బందితో కలిసి శుభ్రంగా చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలలో మొలిచిన పిచ్చి మొక్కలతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సమస్యను పరిష్కరించానన్నారు. అదే విధంగా వార్డు పరిధిలోని అన్ని కాలనీలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు.అయన వెంట శ్రీనివాస రాథోడ్, ఉపేందర్‌లున్నారు.

# వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోవాలి

## -జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వినియోగదారుల చట్టంపై ప్రజలలో అవగాహన పెంచుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.పట్టణంలోని మిల్లర్స్ అసోసియేషన్‌లో మంగళవారం జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం ద్వా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ చట్టంపై ప్రజలను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. నాణ్యమైన వస్తువులతో పాటు బిల్లులు కూడా వినియోగదారులుతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిస్పందన వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు



చీతిరాల సాంబశివరావు, నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల అధ్యక్షుడు హిమగిరి, ఏలే వెంకటేశ్వర్లు, గురవయ్య,పూర్ణచందర్‌రావు, గోళ్ల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థిని గెలిపించాలి: తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలని కోరుతూస్థానిక మహాత్మాజ్యోతిరావుపూలే భవన్‌లో మంగళవారం బిసి యువజన సంఘం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు గెలిపించాలన్నారు.బిసీలందరూ సంఘటితంగా బిసి అభ్యర్థులకు మన ఓటు మన వాళ్లకే వేసుకొని ఉపాధ్యాయుల ఐక్యత చాటాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోబిసిల రాజ్యం వచ్చేలా పోరాటం చేద్దామన్నారు. అయన వెంట జయరాజు, మహేష్‌గౌడ్, సురేష్‌యాదవ్, గంగాధర్, ఉపేందర్, రమేష్,అరవింద్‌లున్నారు.

## పులి సర్వోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేద్దాం

చింతపల్లి,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:

పులి సర్వోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు లాలు నాయక్ అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ బిజెపి తపస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి లాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పులి సర్వోత్తమ్‌రెడ్డి 317 జివో,ఉపాధ్యాయుల జీతబత్యాలపై అనేకమార్లు ఉద్యమించారని ,అదేవిదంగా ప్రైవేట్ విద్యారంగంలో బడ్జెట్ స్కూళ్ల కొరకు అనేకమార్లు ఉధ్యమించారని,ప్రైవేట్ ఉపాధ్యాయుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉందని ,వారిలో ఆర్థికాభివృద్ధి పెంపొందించాలంటే ప్రభుత్వంతో కొట్లాడగలిగే ఏకైక వ్యక్తి సర్వోత్తమ్‌రెడ్డి మాత్రమే అన్నారు. కాబట్టి ఈ నెల 27వ జరగబోయే ఉమ్మడి వరంగల్ నల్లగొండ.ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ,ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్చార్జ్ శివర్ల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి,గడ్డి మహేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గాంధీజీ విద్యార్థుల ప్రతిభ

### పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎస్ఐ వెంకన్నగౌడ్

చండూరు,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల గాంధీజీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో మంగళవారం కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచి,పతకాలు సాధించిన విద్యార్థులకు స్థానిక ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ అభినందనలు తెలిపారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని శివాంజనేయ గార్డెన్స్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ వారియర్స్ కప్ 2025లో చండూరు గాంధీజీ పాఠశాల విద్యార్థులు ఏకంగా 10 బంగారు పతకాలు,7 రజత,7,కాంస్య పతకాలు,4 ప్రశంసా పతకాలు సాధించి విజయదుంధుబి మోగించారు.బంగారు పతకాలను విద్యార్థులు దినేష్ ,గోపిలత ,తేజస్వి ని,లలిత్ కిషోర్,త్రినాథ్,అశ్రిత,విజయ్‌కాంత్‌లు సాధించారు.విజేతలైన విద్యార్థులను ఎస్ఐ నర్సింగ్ వెంకన్న బహుమ తులను, మెడల్స్,సర్టిఫికెట్‌లను అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ,జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి చదువుకున్న పాఠశాలకు ,పుట్టిన గ్రామానికి ,తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కరాటే శారీరక దృఢత్వానికి ,మానిసిక వికాసానికి దోహదపడుతుందని ,ప్రతి విద్యార్థి అంకితభావంతో కరాటేను నేర్చుకొని రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి,పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య,కరాటే కోచ్ శ్రీధర్ సాగర్,గణేష్,యాదగిరి,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## గానుగ బండ పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

గరిడేపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని గానుగ బండ పంచాయతీ కార్యదర్శి ఇంద్రబాబును సూర్యాపేట జిల్లా కలెక్టర్ మంగళవారం సస్పెండ్ చేశారు. ఇటీవల హుజూర్నగర్ లో భగీరథ నీటి సరఫరా సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో గానుగ బండ గ్రామపంచాయతీ పరిధిలోని భగీరథ నీటి సరఫరా విషయంపై సంబంధిత అధికారులు అందించిన నివేదికకు గానుగబండ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చిన వివరణకు పొంతనలేని కారణంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

## కాంగ్రెస్ ను విమర్శిస్తే ఖబర్దార్

ఇల్లందు, అర్బన్ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

సిపిఐ (యంఎల్ ) మాస్ లైన్ నేతలు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి, మంత్రులను విమర్శిస్తే ఖబర్దార్ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ యంపిపి మండల రాము, మండల అధ్యక్షుడు పులి సైదులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు.

## మిర్యాలగూడ వార్త

## ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే అవసరం

### బూసిపాక సంధ్య

చింతపల్లి,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:




ఆడపిల్లలకు చదువుతోపాటు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతో అవసరమని కరాటే మాస్టర్ బూసిపాక సంధ్య అన్నారు.నల్లగొండలో జరిగిన షోటోకాన్ రాష్ట్ర కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జపాన్ కరాటో అసోసియేషన్ ,ఎస్ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ నిర్వహించిన పోటీలలో చింతపల్లి మోడల్ స్కూల్ కరాటే మాస్టర్ సంధ్య ,విద్యార్థులు వివిద విభాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందారు.ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో జరిగిన కరాటే పోటీలలో ఇంద్రశ్రీ మొదటి బహుమతి,జయశ్రీ ,శ్రీదేవి,మీనాక్షి ద్వితీయ బహుమతులు,లక్ష్మి,సంధ్య తృతీయ బహుమతలు అందుకోవడం జరిగిందని తెలిపారు.కరాటే చిన్నప్పటినుండే పిల్లలు నేర్చుకోవల్ల శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.కేవలం చదువే కాకుండా విద్యార్థులను క్రీడలవైఉ కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.పిల్లలకు ఆత్మరక్షణకోసం కరాటే అనేది ముఖ్యమైనదని,ప్రతి ఒక్కరికీ అవసరమైన సమయంలో ఉపయోగపడుతుందని ,కొందరికి ఉపాధికూడా లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా కారటే మాస్టర్ సంధ్యను,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు.

## టన్నెల్ లో చిక్కుకున్న కార్మికులు క్షేమంగా రావాలి

గరిడేపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవా



అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ ఎల్ బి సి టన్నెవ ల్ లో చిక్కుకున్న కార్మికులు ఇంజనీర్లు క్షేమంగా తిరిగి రావాలని గరిడేపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రార్థన చేశారు. టన్నెల్లో కార్మికులు పనిచేస్తున్న సమయంలో మట్టికూలి నీటితో నిండిపోయి సొరంగంలో చిక్కుకుపోయిన 8 మంది కార్మికులు, ఇంజనీర్లు క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో గరిడేపల్లి మండల భవన కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు. ఎస్.కె పాష, మస్తాన్, నాగుల్ మీరా, విజయ్, వెంకటమ్మ, భద్రమ్మ, లక్ష్మి, శ్రీదేవి, భూలక్ష్మి, స్వప్న, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా జామాయిల్ నరికించారు మాకు న్యాయం చేయండి

.టేకులపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: గిరిజన నాయకులను అడ్డు పెట్టుకొని అక్రమంగా జామాయిల్ తోట నరికించిన కాంగ్రెస్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏలూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కొమరం చిట్టిబాబులు బెదిరిస్తున్నట్లు బాధితుడు మద్దిపాటి వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు రవికుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు

# విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసిన కలెక్టర్

*బొమ్మలరామారం జనవరి 25 ప్రభాతవార్త:*

విధుల పట్ల నిర్లక్షయం వహించిన పంచాయతీ కార్యదర్శి ని సస్పెండ్ చేస్తు మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పల్లెబాట కార్యక్రమంలో భాగంగా 20.02.2025 నాడు జిల్లా పంచాయతి అధికారి యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం గ్రామపంచాయతీ బొమ్మలరామారం మండలము ను సందర్శించగా అట్టి రోజు కె. పద్మజ పంచాయతి కార్యదర్శి గ్రేడ్4 ఉదయం11.13 కు విధులకు హాజరు అయినారు డి.యస్.ఆర్ ను బిల్ కలెక్టర్ ద్వారా అప్లోడ్ చేయించారు 20242025 ఆర్థిక సంవత్సరమునకు గాను సంబందిత ఇంటి యజమానులకు డిమాండ్ నోటిసు జారీ చేయకుండా తప్పుడు పన్ను రసీదులను ఆన్లైన్ లో అప్లోడ్ చేశారు తెలియటం తో పాటు గ్రామపంచాయతి లో సానిటేషన్ సరిగ్గా చేయటం లేదు ఆరోపణలు , బిల్డింగ్ అనుమతులను నియమ నిబంధనలకు విరుద్దంగా జారీ చేసినారు ఆరోపణలు రావటం తో పాటు , గ్రామపంచాయతి రికార్డులను పరిసలించగా సక్రమంగా నిర్వహణ లేదు అధికారాలు గుర్తించటం తో ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ (పం.వి) యాదాద్రి భువనగిరి జిల్లా కె. పద్మజ పంచాయతి కార్యదర్శి బొమ్మలరామారం గ్రామపంచాయతీ బొమ్మలరామారం మండలము నేడు విధుల పట్ల నిర్లక్షయం వహించినందుకు గాను వారిని విదులలోనుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు...

# శివ కేశవుల ఆలయాన్ని దర్శించుకుని తరిద్దాం

## మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

*బీబీనగర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



ఒక్క చోటనే ఉన్న శివ కేశవుల ఆలయాలను దర్శించుకుని తరిద్దామా.. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో అక్కన్న మాదన్నలు నిర్మించిన సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం, ఉమామహేశ్వర ఆలయంలో ఒకచోట ఉండడం చాలా అరుదు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మూడు రోజుల పాటు విష్ణు ఆలయం, శివాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వస్తివాచనం, అంకురార్పణ, దీపారాధన వంటి కార్యక్రమాలను అర్చకులు శ్రీమన్నారాయణ చార్యులు, జైశ్రీరామ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అలాగే మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం స్వామివారి అభిషేకములు సాయంత్రం భవాని సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి ఈవో రుద్ర వెంకటేశం,మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ దండెం ప్రభాకర్, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు దండెం ప్రభాకర్, కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నగేష్, టీ. జీ.జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, ఎస్ శ్రీమన్నారాయణ చార్యులు, ఆలయ అర్చకులు జైశ్రీరామ్ సిబ్బంది భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో చింతల ప్రత్యేక పూజలు

*బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

:యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో గల లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం లింగ బసవేశ్వర స్వామి దర్శనం చేసుకుంటున్నట్లు తెలిపారు. గత 12 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో 27 లక్షల రూపాయలు ఆలయ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారం తో ఇక్కడున్న పెద్దలంతా సహకారంతో ఆలయ అభివృద్ధి చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్



వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్,ఆలయ కమిటీ దేవాలయ చైర్మన్ సంధిగారి బస్వయ్య ధర్మకర్తలు ఆలేటి బలరాం రావు, ఆల్వ గోపాల్ రెడ్డి, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, కొమ్మగోని భాస్కర్ గౌడ్, గోరుకంటి సుజాత,కొలను దేవేందర్ రెడ్డి,పంజల రామాంజనేయులు గౌడ్,యాదగిరిగుట్ట మాజీ ధర్మకర్త గుంటిమీది బాగ్యమ్మ దయాకర్,జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లపు విజయ్,మోతే మనోహర్, నాగారం నరేష్ లు ఉన్నారు.

## బొల్లెపల్లి కాల్వలో గుర్రపు డెక్క ఆకు తొలగింపు

*బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బొల్లె పల్లి కాలువలో గుర్రపు డెక్క ఆకు కంప చెట్లు ఉండడంతో కాలువ ద్వారా నీరు రావడంలేదని కాల్వ ఆయకట్ట రైతులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించడంతో పనులను ప్రారంభించారు. కాలువలో గుర్రపు డెక్క ఆకు,కంప చెట్లు తొలగింపు పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చందూనాయక్, బాలా నాయక్, రక్తిని కృష్ణ, యువజన నాయకులు సోమశివ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

: మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన భువనగిరిలో చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా కోహెడ మం డలం వర్కోలు గ్రామానికి చెందిన అనూష భువనగిరిలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి తను నివాస ముంటున్న ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు సమాచారం రాగా సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు కేసు నమోదు చేసుకుని హ? ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆటోపై విరిగిపడిన చెట్టు

*టేకులపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*

ప్రయాణిస్తున్న ఆటోపై చెట్టు విరిగిపడటంతో ఆటో దెబ్బతిన్న నా ఘటన మండలంలో చోటుచేసుకుంది.బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారిపై ఆటో వెళ్లే క్రమంలో అకస్మాత్తుగా బస్టాండ్ సెంటర్ ఏరియాలో చెట్టు పెద్దపెద్ద కొమ్మలు విరిగి ఆటో పై పడటం వల్ల ఆటో పూర్తిగా ధ్వంసం అయినది అని తెలిపారు. అదృష్టవశాత్తు ఆటోలో ఉన్న ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.




## మృతుల కుటుంబాలకు ఆర్థిక ఆర్థిక సాయం అందజేత

*వలిగొండ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*



మండలంలోని అరూరు గ్రామంలో అనారోగ్య కారణాలవల్ల వేముల చిన్న నరసింహ, పోలె పాక ఎట్టయ్య ఇద్దరు మృతి చెందగా మంగళవారం డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వారి పార్థివ దేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి ఒక్కొక్కరికి కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసయ్య 2000 రూపాయలు, కసరబోయిన లింగయ్య యాదవ్ 3000 రూపాయలు వేముల చిన్న నరసింహ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కొణితాల కరుణాకర్, దామెర అంజయ్య, రేఖ మత్స్యగిరి, పోలేపాక నరసింహ, బుర్ర శ్రీను, రెబ్బస్ సత్తయ్య, మర్రి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర పాలన దినోత్సవం వేడుకలు

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



మండలంలోని కూరెల్ల ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలను బోధించారు. విద్యార్థులు ఎంఈఓ గా నార్కట్పల్లి ఉపేందర్, ప్రధానోపాధ్యాయులుగా నార్కట్పల్లి జాస్మిత, ఉపాధ్యాయులుగా నందిత, ఆధ్యా, హర్షిని, ఉదయశ్రీ, రిషిత, మహోన్నత్, అభిలాష్, త, ఉపేందర్, శివప్రసాద్ లు వేరే వేరే వేషధారణలో తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి

*ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫ్రీగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉండి మాటతప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట, ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేస్తామని ప్రకటించి, ఇప్పుడు మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తానని ప్రకటించడం తెలంగాణ ప్రజలను చేశారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ పై అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులు వేశారని ఎద్దేవా చేశారు. కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వ ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజల చేతిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేయాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సమాప్తం

### హోరా హోరీగా ఎన్నికల ప్రచారం
### ఈనెల 27న తెలనున్న అభ్యర్థుల భవితవ్యం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పక్షం రోజులుగా జరిగిన ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం 4.00గంటలతో ముగిసింది. ఈనెల 27న ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల స్థానానికి పోలింగ్ జరగనుండటంతో పోలింగ్‌కు 48గంటల ముందు ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ఈ ఎన్నిక కోసం ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల పరిధిలో 24925 మంది ఉండగా పురుషులు 14960 మంది, మహిళలు 9965 మంది ఉన్నారు. ఈ ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినయోగించుకోనున్నారు. దీంతో ఎన్నికల బరిలో నిలుస్తున్న మొత్తం 19 మంది అభ్యర్థులతో పాటు వారికి మద్దతు ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాలు సైతం ప్రతి ఉపాధ్యాయ ఓటర్లు నేరుగా కలిసి తన అభ్యర్థికే ఓటు వేయాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలు ఎవరికి మద్దతు ఇస్తున్నారో కూడా ప్రకటించడంతో పోరు రసవత్తరంగా జరగనుంది. ఎన్నికల ప్రచారం పోటాపోటీగా నిర్వహించారు. శాసన మండలి పునరుద్దరణ



తర్వాత ఈ నియోజకవర్గం నుంచి మొదట 2007లో జరిగిన ఎన్నికల్లో చుక్కా రామయ్య, 2013లో పూల రవీందర్ పిఆర్‌టియు, 2019లో నర్సిరెడ్డి యుటిఎఫ్ గెలుపొందారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తో పాటు మరో 17 మంది పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల్లో తాము ఎవరిని పోటీకి దింపడం లేదని బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. అలాగే కాంగ్రెస్ సైతం ప్రకటించినప్పటికి హర్షవర్ధన్‌రెడ్డి పిపిఆర్‌టియునాయుకుడు హర్షవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ వర్గాలు మద్దతు నిస్తున్నాయి. ఎస్‌టియు, బిసి సంఘాల మద్దతుతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, బరిలో ఉన్నారు. తెలంగాణ పిఆర్‌టియు నుంచి మరో అభ్యర్థి తుమ్మల శ్రీపాల్‌రెడ్డి పోటి చేస్తున్నారు. మండల జిల్లా స్థాయిలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో మండల స్థాయి నుంచి

జిల్లా స్థాయి వరకు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఓటర్లను కలుసుకొని ఓట్లు తమవైపై మళ్లించుకొనే పరిస్థితి చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆయన్నే గెలిపించాలని కరపత్రాలు, గ్రూప్ మీటింగ్‌ల ద్వారా ప్రచారాన్ని నిర్వహించింది. పిఆర్‌టియు నుంచి పోటి చేసే అభ్యర్థులు ఉత్కంఠగా ఉండటంతో ఆ సంఘం ఓట్లు చీలిపోయే అవకాశం ఉందని కొందరు ఉపాద్యాయులు పేర్కొంటున్నారు.

అలాగే యుటిఐ, యుటిఎఫ్ మద్దతుతో బరిలో ఉన్న నర్సిరెడ్డికి ఎమ్మెల్సీగా ఏళ్ల అవకాశం వచ్చినిప్పటికి సమస్యలను,సమస్యల కోసం పనిచేయలేదని ప్రత్యర్థులు ప్రచారం కొనసాగించారు. దీంతో వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాద్యాయ ఎన్నికకపోరు రసవత్తరంగా కొనసాగనుంది. ఈ నెల 27న జరిగే పోలింగ్‌ను బట్టి ఎన్నికల ఫలితాలను అంచనా వేసే అవకాశం ఉంది.

# ఉన్నత ప్రమాణాలతో విద్యాను అందించాలి





### వికాస్ స్కూల్ విద్యా విధానంలో ఆదర్శప్రాయం
### ఎమ్మెల్సీ తాత మధు
### విద్యతోపాటు విజ్ఞానదాయక కార్యక్రమాలు అవసరం
### కరస్పాండెంట్ లావ్య
### అట్టహాసంగా వికాస్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
ఉన్నత ప్రమాణాలతో విద్యా ను అందించాలని, అందుకు అవసరమైన విద్యా విధానంలో వికాస్ స్కూల్ ఆదర్శప్రాయమని ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. వికాస్ పాఠశాల 5వ వార్షికోత్సవ వేడుకలు సీక్వెల్ ప్రాంగణంలో మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తాతా మధుసుధన్ , "వికాస్" విద్యాసంస్థ కరస్పాండెంట్ లావణ్య , ప్రత్యేక ఆహ్వానితులుకవి పేమ ప్రెసిడెంట్ యం. శ్రీనివాస రావు , టిఆర్ఎస్ఎంప ప్రెసిడెంట్ జి. కాంతారావు , 54వ డివిజన్ కార్పొరేటర్ యం . మంజుల విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసుధన్ మాట్లాడుతూ ..మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. వికాస్ స్కూల్ విద్యా విధానంలో ఆదర్శప్రాయమని వారు చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. పేమ ప్రెసిడెంట్ యం. శ్రీనివాస రావు మాట్లాడుతూ... విద్యార్థులకు బోధించే పద్ధతులలో పాఠం నేర్పిస్తే జీవితకాలం గుర్తుంటుందని సూచించారు. ప్రధానంగా సైన్స్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఈ పద్ధతిని అవలంబించి విద్యార్థులకు చదువునేర్పిస్తే శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి చూపుతారని తెలిపారు. జి. కాంతారావు మాట్లాడుతూ చిన్నారులలో దాగిఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన



అవసరం ఉందన్నారు. వికాస్ ఇటువంటి కృషి జరపడం అభినందనీయమన్నారు. "వికాస్ " విద్యాసంస్థల కరస్పాండెంట్ లావణ్య మాట్లాడుతూ చదువు అంటే పుస్తకాలు, అక్షరాలు మాత్రమే కాదని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలవంటి ఇతర విజ్ఞానదాయక కార్యక్రమాలలో విద్యార్థులకు భాగస్వామ్యం కల్పిస్తే మరింత ఉన్నతంగా రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు మార్కులు చూసి ఇతర విద్యార్థులతో పోల్చకుండా ఉండటం, పిల్లలపై భారం పెంచడం వంటివి చేయరాదని అన్నారు. మార్కులనేవి ప్రతిభ కొలమానం కావన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయే తర సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తి కళాశాల, యస్ఆర్ యూనివర్సిటీ మధ్య ఒప్పందం

***సత్తుపల్లి ఫిబ్రవరి 25***
సత్తుపల్లి మండలం బి గంగారం లోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మరియు వరంగల్ హనుమకొండలో గల ప్రముఖ ప్రఖ్యాత యూనివర్సిటీ అయినటువంటి యస్ఆర్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదిరినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరి .శేషారత్నకుమారి తెలిపారు.

## 38 లక్షలకు ఐపీ దాఖలు

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**
నేలకొండపల్లి మండలం కు చెందిన తిరువాయిపాటి వెంకటేశ్వరరావు రూ. 38,20,000/ రూపాయలకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. పిర్యాది దారుడు రియల్ ఎస్టేట్, వైన్స్ వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, అధిక మొత్తంలో అప్పులు చేశాడు. వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో, రుణదాతల నుంచి వత్తిడి తీవ్రం కావడంతో 7గురిని ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది అయిన దేవరసెట్టి రాము ద్వారా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళా దారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

## చెల్లని చెక్కు కేసులో సంవత్సరం జైలు శిక్ష

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**
ఖమ్మం పట్టణంనెహ్రూ నగర్‌కు చెందిన వి.విజయకుమార్ కి చెల్లని చెక్కు కేసులోసంవత్సరం జైలు శిక్ష తో పాటుఫిర్యాదుకి 16 లక్షల 80 వేల రూపాయలు నిందితుడుచెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందుప్రియ మంగళవారం తీర్పు చెప్పారు కేసు వివరాలు ఖమ్మం పట్టణం విడియోస కాలనీకి చెందినక మతంకమల్ ఫిర్యాది వద్ద నిందితుడు తన వ్యాపార అవసరాల నిమిత్తం జూన్ 23 2015నాడుపది లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు నిందితుడుఫిర్యాదికి ప్రాంసరీ నోటువ్రాయించి ఇచ్చినాడుఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా ఏప్రిల్ 17 2018 నాడు 16 లక్షల 80000 రూపాయలకు చెక్కు జారి చేసినాడుఅట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదు లేనందున తిరస్కరణకు గురి అయినది యాచవరపుగోవర్ధన్ న్యాయవాదిద్వారా లీగల్ నోటీసు జారీచేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేయగా కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో ఖినిందితుడికి పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారుఇది ఇదే నిందితునికి మరో కేసులో కూడా సంవత్సరం జైలుశిక్షతోపాటు ఫిర్యాదుకి 16 లక్షల 80వేల రూపాయలు చెల్లించాలని ఇదే కోర్టు న్యాయాధికారి తీర్పు చెప్పారు.

## మండలి ఎన్నికలు సందర్భంగా మద్యం బంధు

### పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



శాసన మండలి ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మూడు రోజులు మద్యం దుకాణాల అమ్మకాలు నిలిపి వేయాలనిజిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు , ఈ ఆదేశాలు ఈనెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి మొదలుకొని 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు బంద్ చేయాలని కోరారు, మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ నల్గొండ జిల్లాలోని వ్యాపారస్తులు ఈ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది పేర్కొన్నారు. ఈ మేరకు ఖమ్మం జిల్లాలోని వైన్స్ బార్ అండ్ రెస్టారెంట్లు స్టార్ హోటల్ లోని బార్లు కల్లు దుకాణాలు సైతం మూసివేయాలని తెలిపారు, ఎన్నికల కోడ్ కారణంగా వ్యాపారస్తులు సహకరించాలని ఎవరైనా నిబంధన విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరంగా చర్యలు ఉంటాయన్నారు,

## మృతుల కుటుంబాలకు 10 వేలు ఆర్థిక సాయం చేసిన స్వాతి చికెన్ సెంటర్

కేదారి రాజాపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండల కేంద్రమైన రాజపేట మధిర గ్రామం బంటు గూడెంలో ఇటీవల మరణించిన ఉప్పరి నరసయ్య, పిట్టల సోమమ్మ ల కుటుంబాలికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్, నరేష్ గౌడ్ లు ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు 10000 రూపాయలు ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు స్వామి, రమేష్ గౌడ్, రవి, నాని, కనకయ్య, రామచంద్రయ్య, నరసింహ, భరత్, భాస్కర్, ప్రశాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నమిల కే దారి గౌడ్ కు కృతజ్ఞతలు చెప్పారు.

## స్వస్తి వాచనంతో చల్లూరు శివాలయ ఉత్సవాలు ప్రారంభం

రాజపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని మహిమాన్విత అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతీ దేవాలయం లో మంగళవారం స్వస్తి వాచనంతో శివరాత్రి ఉత్సవాలు ప్రార oభమ య్యాయి. ఆలయ నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత పుణ్య దంపతులతో పాటు పలువురు ఈ పూజల్లో పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజ పుణ్యహవాచనం, హోమం లఘు పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్గాల వసంతా తిరుపతిరెడ్డిల సహకారంతో లయ మోని బృందంతే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## రాజపేట హైస్కూల్ లో స్వపరిపాలన

రాజపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా ఈ అక్షయ, డీఈఓగా కీర్తన, ప్రధాని గా శ్రీజ, ముఖ్యమంత్రి గా సంతోష్, కలెక్టరుగా శ్రావణి, ఎమ్మెల్యేలుగా సతీష్ పావనీయులు మినిస్టర్ గా సంజయ్ రెడ్డి, ప్రేమ్ కుమార్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేసారు

## స్నేహితుని కుటుంబానికి 40 వేల రూపాయలు ఆర్థిక సాయం

మోటకొండూర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

బావండ్లపల్లి రాజు గత నెలలో అనారోగ్యంతో మృతి చెందారు ఆ కుటుంబానికి అండగా పదవ తరగతి 2001 బ్యాచ్ చెందిన స్నేహితులు బాసటగా నిలిచారు. స్నేహితుడి కుటుంబానికి 40,000 రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం అందజేసి, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సురపంగ శ్రీనివాస్, వంగాల మల్లేష్, బొట్ల నరేష్, రేగు ఉపేందర్, బాల్ద రాజు, వంగాల నాగరాజు, పల్లె మహేందర్, రేగు మల్లేష్ రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అంగ రంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

మోటకొండూర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ ధర్మకర్త మా రుమా ముల జమున సదాశివుడు దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుచే అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం ముందురోజు ప్రతి ఏటా శివ పార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు. దానిలో బాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ వడ్డబోయి శ్రీలత దంపతులు స్వామి వారికి పట్టువస్త్రలను సమర్పించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యులు, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు భాస్కరుని రఘునాథరాజు, ఆలయ కమిటీ సబ్యులు, భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

తుర్కపల్లి ,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కే కిరణ్ విద్యాశాఖ మంత్రిగా, వరుణ్ ఎమ్మెల్యేగా, కే కీర్తన కలెక్టర్గా, వి బాలు డీఈఓ గా, నవీన్ ఎంఈఓ గా, మధు హెచ్ఎం గా ఒక్కరోజు విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో కలలను సాకారం చేసుకోవడానికి ఇలాంటి అనుభవాలు తోడ్పడతాయని అన్నారు. ఉపాధ్యాయులు అయిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే గీత, జరీనా భాను బేగం, బికం సొహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత ,సిహెచ్ నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

రాజపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాజపేట మండలంలో వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారిని శాంతిని నిర్మల తెలిపారు. మంగళవారం రాజపేట ఎంపీడీవో కార్యాలయంలో సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ పనుల పై, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో, వివిధ టాక్స్ ల కలెక్షన్ , పారిశుధ్యం ఇతర అంశాలపై సూచనలు ఇచ్చారు. ఎంపీడీవో నాగవేణి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ, ఎంపీ ఓ ఆవుల కిషన్, ఇజిఎస్ కర్ణాకర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## వెంటనే మార్పు చేయాలని ఆదేశం

రాజపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రాజపేట కేంద్రం ఏర్పాటు పట్ల జెసి వీరారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయము భవనంలో మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి కింద గల ఎంపీపీ చాంబర్ కు మార్చాలని ఆదేశించారు. వీరారెడ్డి సందర్శించిన సమయంలో సంబంధిత అధికారులు కూడా లేకపోవడం విశేషం. రాజపేట 135 పోలింగ్ కేంద్రంలో 46 ఓటర్లు ఉండగా 37 మంది పురుషులైన ఉపాధ్యాయులు తొమ్మిది మంది మహిళా టీచర్లు ఉన్నారు. మంగళవారం పోలింగ్ కేంద్రాన్ని ఎంపీపీ చాంబర్ కు మార్చారు. 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుందని కేంద్రం నుండి 100 మీటర్ల రేడియస్ లో 144 సెక్షన్ అమల్లోకి ఉంటుందని అధికారులు చెప్పారు

## ఎండిన పొలానికి ట్యాంకర్ల సహాయంతో నీరు అందిస్తున్న రైతు

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



పంటలు ఎండుతున్నాయని రైతులు కంటతడి పెడుతుంటే భరోసా కల్పించేవారు కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన రైతు సూదగాని అగయ్య కు ఊరు పక్కన 4 ఎకరాల పొలం ఉన్నది. యాసంగిలో వరి సాగు చేసేందుకు పొలంలో 520 ఫీట్ల లోతు బోరు వేయడంతో బాగానే నీరు పడడంతో 04 ఎకరాల భూమిని సాగు చేశామన్నారు. కానీ నెలనర రోజుల్లో బోరు ఎండి పోయిందన్ని,పంటను దక్కించుకునేందుకు 400 అడుగుల లోతుతో మరో బోరు వేయించినా, అందులో కూడా నీరు అడుగంటిందని దీంతో రెండు బోర్లు వేయించిన ఫలితం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. నాకున్న నాలుగు ఎకరాలలో వరి సాగు చేశాను. ఉన్న ఒక్క బోరులో నీళ్ల అడుగంటాయని,15 రోజులు అయితే పంట చేతికి వస్తుందనుకున్న సమయంలో నీరు సరిపోక పంట అంతా ఎండి పోతుందని ట్యాంకర్ల సహాయంతో ఇప్పటికీ ఆరు ట్యాంకర్లు ఒక్కొక్క ట్యాంకర్ కు 1000 రూపాయల చొప్పున చెల్లించి తెప్పించానని, వరి పొట్టకు రావడంతో ఇంకో 15 రోజులలో ఎన్ని ట్యాంకర్ల నీరును తెప్పించాల్సి న పరిస్థితి ఉంటదో అని తెలిపారు. ఇప్పటికీ రెండు బోర్లు,పంట పెట్టుబడికి రూ.2 లక్షల 30 వేలు దాకా అప్పులు అయ్యాయని రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

### గూడూరు నారాయణరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



భువనగిరి రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల అధ్యక్షుడు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని అనంతరం , తుక్కాపురం, చందుపట్ల, వీరవెల్లి గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, ఉపాధ్యాయ వృత్తిలో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉన్న నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్, మాటూరి అనిల్ గౌడ్, సీనియర్ నాయకులు,మట్ట ఆంజనేయులు, వడ్డెబోయిన వెంకటేష్ మచ్చ శంకర్ , వల్లభు సతీష్, దంతూరి భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మేళ్లచెరువులో మహా తిరునాళ్ల జాతర



## - శివరాత్రి జాతరకు 6 లక్షల మంది భక్తుల అంచనా
## - బందోబస్త్‌కు 600 మంది పోలీసులు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మహా శివరా త్రి సందర్భంగా 26వ తేది బుధవారం నుంచి మార్చి 2వ తేది వరకు ఐదు రోజులపాటు 6లక్షల మంది భక్తులు పాల్గొనే మహా తిరునాళ్ల జాతరకు ఆలయం, ఆలయప్రాంగణం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. కూ ్యలైను ్ల,బారికేడ్లు, ఆలయమంతటికీ రంగులు, వేలాది బల్బులతో విద్యుత్ కాంతులు, చలువ పందిళ్లు, 2 లక్షల మంది తిలకించే ప్రభోత్సవ ఏర్పాట్లు, ఉమ్మడి రాష్ట్ర స్థాయిరైతు సంబరాలు, ఎద్దుల పందెములు, ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి గిత్తల బలప్రదర్శనకు, ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు, భజన కోలాటముల పోటీలకు, శివపార్వతుల కళ్యాణ మహోత ్సవమునకు, పెద్ద రథోత్సవమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను భారీ స్థాయిలో సిద్ధం చేశారు. ఆలయం సమీపంలో గలతిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో ఐదు రోజులపాటు రాత్రింబవళ్లు అన్నప్రసాద వితరణకు అన్ని ఏర్పాట్లు భారీ స్థాయిలో సిద్ధం చేశారు. లక్షలాది మంది భక్తులకు ఉచిత భోజనం కల్పించే ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ అన్నిశాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను సిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉదయాన్నే మిఠాయి, బొమ్మల దుకాణాలు, రంకుల రాటా ్నలు, వీల్ చైర్లు, సర్కస్ ఏర్పాట్లు పలు రకాల వినోదముల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఆలయ ప్రాంగణమంతా జాతర ఏర్పాట్లతో శోభాయమానంగా కళకళలాడుతుంది. పోలీస్‌శాఖ అధికారులు 600 మంది పోలీస్‌లతో బందోబస్తుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆర్టీసి వారు పెద్ద సంఖ్యలో బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో, గ్రామ పుర వీధు ల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మొత్తం మీద మహా శివరాత్రి తిరునాళ్ల జాతర ఏరా ్పట్లును గ్రామ ప్రజలంతా తిలకిస్తున్నారు.

---

# నేడు శివరాత్రికి ముస్తాబైన దేవాలయాలు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లిలోని శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు, అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణ తీరం వెంట బౌద్ధంపాడు లో ఉన్న శివ పంచాయతన ఆలయాలు, వేములపల్లి మండలంలోని ఆమనగల్లు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం, మిర్యాలగూడ పట్టణంలో ఉన్న శివాలయాలను అధికారుల పర్యవేక్షణలో ఆలయ కమిటీ సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కృష్ణ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు అన్ని ఏర్పాట్లను చేశారు. శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి ప్రాశస్తం : దామరచర్ల మండలంలోని వాడపల్లి వద్ద కృష్ణమూసీ ( ముచుకుంద ) నదుల సంగమ క్షేత్రం గా విరాజిల్లుతున్న వాడపల్లి ఆలయాలకు ఎంతో పురాణ ప్రాశస్తం ఉంది. పూర్వం అగస్త్య మహాముని లోక కళ్యాణార్ధం శివ కేశవుల ప్రతిమలను కావడిలో ధరించి భూప్రదక్షిణ చేస్తూ ఒకానొక సాయంత్రం ఈ క్షేత్రంలో సంధ్యావందనం చేసేందుకు విశ్రమించారు. పూజ అనంతరం తిరిగి కావడి తీసుకునేందుకు ప్రయత్నించగా అవి ఎంతకు పైకి లేవకపోగా శివ కేశవులమైన తాము ఈ క్షేత్రంలోనే ఉండి ప్రజలను కాపాడుతామని తమకు ఆలయాలు నిర్మించవలసిందిగా ఆకాశవాణి వినిపించడంతో దైవాజ్ఞ మేరకు అగస్త్య మహాముని తూర్పు దిక్కున శివునికి ప్రత్యేకగా శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి, ఉత్తరం వైపు కేశవరెడ్డి ప్రత్యేకత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను ప్రతిష్టించారని పురాణ కథనం.నేటికీ దర్శనమిస్తున్న స్వామివార్ల మహత్యం: శివ కేశవుల ఆలయాలలో నేటికీ స్వామి వారి మహత్యం కన్నులకు కట్టినట్లుగా దర్శనమిస్తుండటం భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. శివాలయంలోని గర్భగుడిలోని శివలింగం పై భాగం వేళ్లతో పెకిలించినట్లు ఉండగా అందులో సర్వకాలమునందు నీళ్లు ఉద్భవిస్తుండటం నేటికీ చూడవచ్చు దేనికి ఒక పురాణ గాధ ప్రచారంలో ఉంది . పూర్వం ఒకానొక రోజు వేటగాడు పావురాన్ని వెంటాడుతుండగా అది ప్రాణభయంతో శివాలయంలోనికి చొరబడి శివున్ని ఆశ్రయించింది. శివుడు అభయమిచ్చాడు. ఇంతలో శివాలయం లోకి వచ్చిన బోయవాడిని చూసి శివుడు పావురాన్ని సంహరించవద్దని దానికి బదులుగా తన మాంసం తీసుకోవాలని కోరగా వేటగాడు శివుడి తలను పగిలించడంతో ఆ చేతి వేళ్ళు గుర్తులుగా పడ్డాయని అందులోనుండి నిత్యం నీరు ఉద్భవిస్తుందని పురాణ కథనం. లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కూడా స్వామివారి మూలవిరాట్ ఎదురుగా ఉన్న దీపపు స్తంభంలో స్వామివారి నాసికకు ఎదురుగా ఉన్న దీపం కదులుతూ ఉండగా, కింది వైపున ఉన్న దీపం నిచ్చలంగా ఉంటుంది. స్వామివారి ఉచ్ఛ్వాస, నిచ్వాసలకు గుర్తుగా దీపం కదులుతూ ఉంటుందని పండితులు చెబుతారు. ఈ అద్భుతం నేటికీ కనులకు దర్శనమిస్తుండటం గమనించవచ్చు. ఇంతటి పురాణ ప్రాశస్తం కల వాడపల్లి క్షేత్రానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి పర్వదినాలలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పుణ్యస్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అడవిదేవులపల్లి పంచాయతన ఆలయాల విశిష్టత : అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణ తీరం వెంబడి ఉన్న పంచాయతన ఆలయాల విశిష్టత ప్రసిద్ధిగాంచింది. అగస్త్య మహాముని కరకమలముల చే ఇక్కడ శివాలయం, రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, పార్వతి దేవి, సూర్య దేవాలయం ఒకే ప్రాంగణంలో నిర్మించబడ్డాయి. తెలుగు రాష్ట్రాలలో అరసవెల్లి తర్వాత సూర్యదేవాలయం కలిగిన ఏకైక ప్రాంతం ఇక్కడ ఉంది. ఒకప్పుడు బౌద్ధులకు ఆరామంగా విరాజిల్లిన ఇక్కడకి ప్రతి పర్వదినంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకుంటారు. ఈ రెండు క్షేత్రాలకు చేరుకునేందుకు బస్సు,రైలు మార్గాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని సౌకర్యాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి. పర్వత వారి ని సమేత శ్రీ అగస్యేశ్వర స్వామి దేవాలయాలు ముస్తాబైనట్టు దేవాలయ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు



---

# మౌలిక వసతుల ఏర్పాట్లు పూర్తి చేయాలి

*జిల్లా కలెక్టర్ హనుమంతరావు*

భువనగిరి ,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంత రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.నమాజ్ వేళ లో కరెంటు ఉండేలా చూడాలన్నారు.రంజాన్ మాసం లో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు.,మసీదుల వద్ద పఠిష్టమైన పారిశధ్య చర్యలు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున నిబంధనలు దృష్టిలో పెట్టుకొని జరుపుకోవాలన్నా రు . మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు.డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో , మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని, , అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి శుక్రవారం లాస్ట్ శుక్రవారం రోజు మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్.ఏ సి పి రాహుల్ రెడ్డి , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

